నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

26 ఆదివారం, మే 2024 పేజీలు: 08

## కౌంటింగ్ సిబ్బందికి మొదటి విడత ర్యాండమైజేషన్

### జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్‌రామరాజు



కడప కలెక్టరేట్, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణ కోసం మొత్తం 1035 మంది కౌంటింగ్ సిబ్బందికి మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా విధులను కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాలులో.. జిల్లా జేసీ గణేష్ కుమార్, జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ లతో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు సార్వత్రిక ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ సిబ్బందికి విధులను కేటాయించే మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్ణయించిన ప్రకారం కౌంటింగ్ సిబ్బందికి.. నియామక ఉత్తర్వులను సంబంధిత తహసిల్దార్ల ద్వారా అందివ్వడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బందికి కడప నగరం అన్నమయ్య సర్కిల్‌లోని మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్ (మెయిన్)లో 29 తేదిన ఉదయం 09.00 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన శిక్షణను కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. 4లో

## ఓట్ల లెక్కింపు కేంద్రంలో ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు జరగాలి

### జిల్లా ఎన్నికల అధికారి ఎం.అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్ : ఓట్ల లెక్కింపు కేంద్రంలో ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు జరగాలని అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి లోని ఓట్ల లెక్కింపు కేంద్రమైన సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు రాజంపేట లోక్ సభ, 6 అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ గదుల ఏర్పాట్లను, ఇతర ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి వచ్చే అభ్యర్థులకు, సిబ్బందికి, ఏజెంట్లకు, పోలీసులకు, కౌంటింగ్ కేంద్రంలో వారికి కేటాయించిన గదులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వెళ్లేందుకు అవసరమైన సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ గదులలో ఏజెంట్లు కూర్చోవడానికి ఎంపిక చేసిన స్థలానికి బ్యారికెడింగు పటిష్ఠంగా అమర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల పరిశీలకులకు అవసరమైన గదులను ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రానికి బయట మీడియా కేంద్రాన్ని, 7లో

## ప్రాణభయం ఉంది కాపాడండి సారూ!

- కిడ్నాప్ చేసి దారుణంగా హింసించారు
- ఒంటి మీద నగలు మొబైలు దోచుకున్నారు
- నాలుగు రోజులు ఊరూరు తిప్పారు
- గతంలోనూ దాడులు చేశారు
- ఆస్తి ఇవ్వకపోతే నెల రోజుల్లో చంపేస్తామని బెదిరిస్తున్నారు
- కోడలి నుంచి రక్షించాలని అత్త వేడుకోలు




రాజంపేట, మేజర్ న్యూస్ : తన కోడలు, వారి బంధువుల నుండి తనకు, తన కుమారుడికి ప్రాణహాని ఉందని, తమని కాపాడండి సారు అంటూ ఒక వృద్ధురాలు వేడుకుంటున్నారు. నేటి ఆధునిక సమాజంలో మానవ సంబంధాలు మరుగున పడిపోయి, ఆస్తిపాస్తులు, ఆర్థిక లావాదేవీలు తప్ప మనుషుల మధ్య మమతానురాగాలు కొరవడుతున్నాయనడానికి రాజంపేట పట్టణంలోని మన్నూరు రామాలయం సమీపంలో గత ఆదివారం జరిగిన కిడ్నాప్ ఉదంతమే ఉదాహరణ. ఆస్తికోసం తనను కిడ్నాప్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారని, వృద్ధురాలు అని కూడా చూడకుండా తనపై భౌతిక దాడికి పాల్పడి, ఒంటిమీద నగలు కూడా దోచుకుని, ఖాళీ పేపర్లపై, బాండ్ పేపర్లపై బలవంతంగా సంతకాలు చేయించుకున్నారని, సంతకాలు చేయకపోతే చంపేస్తామని బెదిరించారని, ఒంటరినైన నన్ను ఇలా ఇబ్బందులు చేసి బెదిరిస్తూ ఆస్తి కాజేసేందుకు కుట్రలు పన్నారంటూ ఆరోపిస్తూ మన్నూరు రామాలయం సమీపంలో నివసిస్తున్న కుడుమల లక్ష్మీనరసమ్మ బోరున విలపించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసమ్మ మాట్లాడుతూ తనకు సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి అని ఇద్దరు కుమారులు సంతానమని, వీరిలో చిన్న కుమారుడు శ్రీనివాసులు రెడ్డికి మంటపం పల్లె వాసి అయిన రేవతి తో సుమారు తొమ్మిది ఏళ్ల క్రితం వివాహం జరిపించామని తెలిపారు. వివాహమైన ఒక మాసానికే ఇద్దరూ కువైట్ కు వెళ్ళారని, అక్కడ ఇద్దరి మధ్య పరస్పర విభేదాలు రావడంతో కొడుకు,కోడలు దూరంగా ఉంటున్నారని, అలాగే తన కోడలు తాము ను చంపబోయామంటూ, కట్నం కోసం వేధిస్తున్నారంటూ గతంలోనే కేసులు పెట్టిందని, ఆ కేసులు కూడా కోర్టులో జరుగుతున్నాయని, అయితే ఇదే సమయంలో తన కోడలు, ఆమె అమ్మ, కోడలి తమ్ముడు, కోడలి బావ తరచుగా తనను బెదిరిస్తూ, గతంలోనే మన్నూరులో తన నివాసం ఉండే చోటికి వచ్చి తనపై దాడి చేశారని ఆమె కన్నీరు మున్నీరయ్యారు. వృద్ధురాలిని అని కూడా చూడకుండా కువైట్ నుంచి స్వదేశానికి వచ్చిన కోడలు రేవతి తనతో తరచూ గొడవ పడుతూ కోడలిపై హత్యాయత్నం చేశానని అభాండం వేసి తనను సెంట్రల్ జైలులో వేయించి నేటికి వాయిదాలకు తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆదివారం తన కోడలు రేవతి మరో ముగ్గురు బంధువులను తీసుకొచ్చి మన్నూరు లోని తన నివాసం ఎదుట తనను కిడ్నాప్ చేసి ముసుగు తొడిగి రాయచోటికి తీసుకెళ్లి నాలుగు రోజులు పాటు చిత్రహింసలు చేసి బుధవారం విడిచిపెట్టారని విలపించారు. 6లో

## కన్నుల పండుగగా చెన్నకేశవ స్వామి కళ్యాణం



4లో


## మదనపల్లెలో భూ దందా రాయుళ్ల మధ్య ఆధిపత్యపోరు

### కొత్త సంఘం ఏర్పరసి దందా చేసిన యువకున్ని హతమార్చిన ప్రత్యర్థి వర్గం

### భార్య ముందే భర్తను అతి కిరాతకంగా నరికిన దుండగులు

### సంఘాలను అడ్డంపెట్టుకుని పోలీస్ స్టేషన్లలో యదేక్షగా పంచాయతీలు

### యువకుని హత్యతో ఉలిక్కిపడ్డ మదనపల్లె



మదనపల్లె మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం ఉలిక్కి పడింది. అనపగుట్ట శ్రీవారి నగర్‌లో నివాసం ఉంటున్న ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. శనివారం వేకువ జామున భూ దందాల వర్గానికి చెందిన పలువురు స్థానిక రామారావు కాలనీకి చెందిన పుంగనూరు శేషాద్రి అలియాస్ శేషు ఇంటి తలుపులు పగలగొట్టి, దౌర్జన్యంగా లోనికి ప్రవేశించారు. పంచాయతీ పేరుతో మిద్ది పైకి తీసుకెళ్లి కత్తులతో నరికి హతమార్చేందుకు ప్రయత్నించారు. వారి నుండి తప్పించుకుని బెడ్ రూమ్ లోనికి వెళ్లి శేషాద్రి భార్య కళ్ళ ముందే కత్తులు కొడవళ్లతో అతి కిరాతకంగా నరికి చంపేశారు. మదనపల్లెలో తీవ్ర కలకలం రేపుతోన్న హత్య ఉదంతం పై . డీఎస్పీ ప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మదనపల్లె పట్టణం, గొల్లపల్లి సిమెంటు రోడ్డు వద్ద ఉంటున్న రౌడీ షీటర్ కొండపల్లి ఆనంద్ కు శ్రీవారి నగర్ లో నివాసముంటున్న హరి ప్రసాద్ కుమారుడు పుంగనూరు శేషాద్రి(30)లు అంబేద్కర్ పేరుతో సంఘాలను ఏర్పాటు 4లో

## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం




సిద్ధవటం, మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం మాచుపల్లి గ్రామ పంచాయతీలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమాంబ తిరుణాల మహోత్సవం సందర్భంగా శనివారం జమదగ్ని శ్రీ రేణుక ఎల్లమాంబ కళ్యాణ మహో త్సవం వైభవంగా జరిగింది. కళ్యాణం తిలకించడానికి గ్రామ మహిళలు తండోపతండాలుగా చేరుకుని అమ్మవారి కళ్యాణం తిలకించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం మూలవిరాట్ విగ్రహాలను గ్రామోత్సవం చేశారు. అమ్మవారి వేషధారణతో కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిద్ధవటం మండల ఎస్సై పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో పటిష్టత బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొని వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు,మజ్జిగ పంపిణీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



రామాపురం మేజర్ న్యూస్: రామాపురం మండల పరిధిలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలో బండపల్లి గన్నిదా దర్గా సమీపంలో రోడ్డు పక్కలో కొత్త కరెంట్ ఫోల్ క్రింద పండబెట్టి ఉండగా వీరబల్లి సానిపాయ గ్రామానికి చెందిన మస్తాన్ బైక్‌లో నూలి బుజ్జి తండ్రి రమణ సానిపాయ ఇరువురూ రామాపురం పశువుల సంతకు వెళ్తుండగా ఆ కరెంట్ ఫోల్‌ను ఢీకొనడంతో ద్విచక్రవాహనాన్ని కంట్రోల్ చేసుకోలేక కింద పడి నారు. మస్తాన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బైక్ లో వెనుక కూర్చున్న నూలి బుజ్జి అపస్మారక స్థితిలో ఉండగా పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్ళి 108 లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ నుంచి కడప రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి రెఫెర్ చేశారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండడం తో మరొకరికి గాయాలయ్యాయి. విద్యుత్ పోలు రోడ్డుమీద ఉండడంతో దాని యొక్క కాసారం తగులుకొని ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## జూన్ 4 వరకు నిమ్మనపల్లెలో పోలీస్ 30 యాక్ట్



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: నిమ్మనపల్లె మండలంలో జూన్ 4వరకు పోలీస్ 30యాక్ట్ అమల్లో ఉంటుందని ఎస్ఐ లోకేశ్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా ఉండేందుకు మండలంలో పోలీస్ 30 యాక్ట్ పాటు 144 సెక్షన్ అమలు చేస్లున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆలయానికి 20 కుర్చీలు వితరణ



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట నగర పంచాయతీలో వెలసి వున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి ఆలయానికి బి. కొత్తకోట వాసవి క్లబ్ సభ్యులు 20 కుర్చీలు వితరణ చేశారు. ఆలయానికి వచ్చే సీని యర్ సిటిజెన్లు కూర్చోవడానికి వీలుగా ఉంటుందని వాసవి క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సుంకు తిరుపాల్, వాసవి క్లబ్ సభ్యులు భాస్కర, రవి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టుకు మరమ్మత్తులు చేయండి



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : మండలంలోని చెన్నం రాజు పల్లె వెల్లటూరు గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు దెబ్బ తినడంతో రాకపోకల కు ఇబ్బందిగా మారింది. కోనాయ పల్లె, యా రాజు పల్లె, చిన్నంరాజుపల్లె గ్రామాల ప్రజలు నిత్యం ఈ కల్వర్టుపై రాకపోకలు సాగిస్తుంటారు. భారీ వర్షాల కారణంగా ఈ కల్వర్టులోని సగం భాగము చీలిపోయి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. భారీ వర్షాలు కురిసినప్పుడు ఈ వంకకు నీరు చేరడంతో తరచూ రాకపోకలు స్తంభిస్తుంటాయి. ఈ కల్వర్టుకు సేఫ్టీ వాల్ కూడా లేకపోవడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ విషయమై అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేదని ఆయా గ్రామాల ప్రజలు వా పోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమత్తు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పేద మైనార్టీ బాలురకు ఉచిత ఒడుగులు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలో ఇస్లామియా షాదీ కమిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులోని ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ నందు శనివారం పేద మైనార్టీ బాలురకు ఉచిత ఒడుగుల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ అంజుమన్ ప్రెసి డెంట్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్, టీడీపీ నాయకులు సి.యం.సురేష్ నాయుడు, కమిటీ సభ్యులు ఇరానీ బాషా, ఖలీల్, ముర్తుజా హుస్సేన్, అయూబ్ ఖాన్, ఎర్రబల్లె దాదాపీర్, షబ్బీర్, జమీల్, ఖాదర్, బాషా, మైను పాల్గొన్నారు.

## 30 నుండి ఉరుసు మహొత్సవాలు



గాలివీడు,మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని పెద్దూరు కస్పాలో వెలిసిన శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ యూసుఫ్ షా ఖాదరి ఖుతుబ్(ఉరఫ్) గాలివీడు మస్థానే(దివానే సాహెబ్) ఉరుసు మహొత్సవ కార్యక్రమం ఉరుసు కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలివీడు గ్రామంలో మస్థాన్ (దివానే సాహెబ్) ఉరుసు మహొత్సవాలు ఈ నెల 30వ తేదీ గురువారం గంధం , 31వ తేదీ శుక్రవారం ఉరుసు నిర్వహిస్తు న్నట్లు వారు పేర్కొన్నారు .రెండు రోజులు ఖవ్వాలీ పోటీలు జరుగును.కావున భక్తులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని దివానే సాహెబ్ వారి కృపకు పాత్రులై తమ కోరికలను తీర్చుకోవాలని వారు తెలిపారు. ఈ ఉరుసు మహొత్సవంలో పెద్ద ఎత్తున జరుగుతుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా తగిన చర్యలు చేపడుతున్నామని అన్నారు. కావున భక్తులు ఈ దివానే సాహెబ్ దర్గాను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని దర్గా కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలో వెలసిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 9 వ వార్షికోత్సవం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, అలాగే గుడి అభివృద్ధి గురించి బ్రహ్మంగారిమఠం పీఠాధిపతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పులివీడు సర్పంచ్ రఘునాథ రెడ్డి , జగన్మోహన్ ఆచారి , వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెత్త తొలగింపు

**సూర్య దినపత్రిక వార్తకు స్పందన**



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలలో అపరిశుభ్రత అనే శీర్షికన వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు వితమే పత్రికలో వార్త వచ్చిన వెంటనే సంబంధిత మండల స్థాయి అధికారులు పంచాయతీ అధికారులును ఆదేశించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. మండల స్థాయి ప్రజలు సూర్య దినపత్రికాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు సమస్యల పట్ల ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడంలో సూర్య దినపత్రిక ముందంజలో ఉందని వారు తెలియజేశారు

## తిరుణాల ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

### సీఐ తులసీరామ్ ఎస్సై ఎస్ కే హుస్సేన్

సుండుపల్లె మేజర్ న్యూస్ మండల పల్లెల్లో చేసుకొనే ఉత్సవాలు సహృద్భావ వాతావరణంలో చేసుకోవాలని, గతంలో జరిగిన చిన్నిపాటి ఘటనలు కూడా జరగకుండా అన్ని మతాలు వారి భావనలను గౌరవిస్తూ ఉత్సవాలు చేసుకోవాలని రాయచోటి సీఐ తులసిరామ్ తెలిపారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మతసామరస్య కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి సమస్యలకు చోటు ఇవ్వకుండా జరుపుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. అన్ని మతాల పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సుండుపల్లె సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఎంకె హుస్సేన్ మాట్లాడుతూ మండలంలో ప్రజలంతా మంచి సోదరుభావంతో మెలిగేవారని, గత సంవత్సరం జరిగిన చెడు అను భవాల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం చేసుకునే ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయక సంఘటనలకు తావులేకుండా జరుపుకోవాలని ఆయన అన్ని మతాల పెద్దలకు విజ్ఞప్తి చేశారు. తిరుణాలలో చాందిని బండ్లు కట్టేవారు ప్రత్యేక జాగ్రత్తలు వారు తెలిపారు. కార్యక్రమంలో అన్ని మతాల పెద్దలు ఉత్సవాల నిర్వాహకులు పోలీస్ అధికారి సీఐ తులసీరామ్. ఎస్సై ఎస్.కె హుస్సేన్ పాల్గొన్నారు.

# నేడు రక్తదాన శిబిరం, ఉచిత రక్త నమూనా పరీక్షలు

**- యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు ఏ.ఆర్.సురేష్**



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె యూత్ కరాటే క్లబ్ ప్రారంభించి 33 ఏళ్ల పూర్తి చేసుకొన్న సందర్భంగా మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రం సహకారంతో స్థానిక సిద్ధార్థ థియేటర్ సమీపంలో ప్రతిభ స్టూడియో ఎదుట మదనపల్లె యూత్ కరాటే క్లబ్ కార్యాలయంలో 26వ తేది ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు స్వచ్ఛంద రక్తదాన శిబిరం,ఉచిత రక్త నమూనా పరీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు ఏ.ఆర్.సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమానికి విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సేతు,మదనపల్లి జిల్లా ప్రభుత్వ అసుపత్రి రక్తనిధి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భార్గవ్‌లు హాజరు కానున్నారని పేర్కొన్నారు.కావున ఈ కార్యాక్రమానికి పెద్ద ఎత్తున యువత హాజరై విజయవంతం చేయాలని కోరారు.రక్తదానం చేయదలచిన వారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9440787305 9885259105 సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం.మణి సాయి,కరాటే మాస్టర్ టి.మహేశ్వర్, కరాటే బ్లాక్ బెల్ట్ కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం : ఎంపీడీఓ



ములకలచెరువు, మేజర్ న్యూస్, మే 25: ములకలచెరువు మండలం గుడుపల్లె పంచాయతీలోని చెరువుక్రిందపల్లె ప్రజలు తమ గ్రామంలో విద్యుత్ ఉన్నప్పుడు మాత్రమే తమకు త్రాగు నీరు వస్తున్నాయని అందువలన నీటి సమస్య ఎదుర్కొంటున్నామని మాకు శాశ్వతమైన వాటర్ ట్యాంక్ నిర్మిస్తే తమకు పరిష్కారం దొరుకుతుందని ఎంపీడీవో పోలప్పకు గ్రామ ప్రజలు మొరపెట్టుకున్నారు.ఎంపీడీవో పై అధికారులతో చర్చించి త్వరలోనే ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. అనంతరం గ్రామంలోని రైతులతో మాట్లాడుతూ అరెకరా పొలం ఉన్న రైతుకు 1 బస్తా, ఎకరా లోపు పొలం ఉన్న రైతుకు 2 బస్తాలు, రెండెకరాల పై భూమున్న రైతులకు 3 బస్తాలు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కదిరి రకం వేరుశనగ కాయల 30 కిలోల బస్తాకు రూ.1.710, లేపాక్షి రకంకు రూ.1.566 లు చెల్లించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల వద్ద పేర్లు నమోదు చేసుకున్న రైతులకు 29వ తేదీ నుండి వేరుశనగ విత్తన కాయల బస్తాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఎండీపీవో వెంట పిఓపిఆర్డి ఉన్నారు.

# రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : కురబలకోట రైల్వే స్టేషన్ వద్ద సింగన్నగారిపల్లె యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యచేసుకున్న విషాదకర సంఘటన శనివారం మధ్యాహ్నం వెలుగు చూసింది. కదిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ బాషా కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని కురబలకోట మండలం, సింగన్నగారిపల్లెకు చెందిన లేట్ వెంకటరమణ కుమారుడు కన్నెమడుగు గిరిబాబు (37), గత ఐదేళ్లుగా టీబీ వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన గిరిబాబు కురబలకోట రైల్వే స్టేషన్ వద్దకు చేరుకుని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. స్థానికులు గుర్తించి కదిరి రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో వారు వెంటనే ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం కోసం మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శి గారూ... ఓసారి ఇటు చూడరు...



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కార్యాలయాల సముదాయం నడిబొడ్డున చిట్వేలి పట్టణానికి నీటి సదుపాయం కల్పించే ఉద్దేశంతో బోరు వేసిన విషయం అందరికీ తెలిసినదే అక్కడ ఉన్న బోరు దగ్గర నిరంత రాయంగా నీరు వృధా అవుతూ ఉంటే పత్రికలలో వస్తూ ఉన్నప్పటికీ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నట్టు కనబడుతుంది ప్రతి నీటి బొట్టును పొదుపు చేయాలనే ఉద్దేశంతో భూగర్భ శాస్త్రవేత్తలు పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తూ ఉంటే చిట్వేలు పంచాయతీ సిబ్బందికి విషయం తెలియక పోవడం బాధాకరము ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు కల్పిస్తూ కుంటలు ఇంకుడు గుంతలకు ప్రత్యేక నిధులు కేటాయించి నీటిని పొదుపు చేసే ఉద్దేశంతో అనేక చర్యలు చేపడుతూ ఉన్నారు ఇక్కడ మాత్రం పంచా యతీ కార్యదర్శి నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది. సంబంధిత సమస్యలు మండల ఉన్నత అధికారులు తీసుకు వెళ్తే ఇది పంచాయతీ కార్యదర్శి పరిధి లోకి వస్తుంది అని తెలియజేయడం జరిగింది సమస్యను ఉన్నతాధికారులు తక్షణమే క్రింది స్థాయి అధికారులు ఆదేశించి సమస్యను పరిష్కరించాలి జిల్లాస్థాయిఉన్నత స్థాయి అధికారులు అయినా సరే చిట్వేలు పంచాయతీ సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా మండల ప్రజలు డిమాండ్ చేస్తూ ఉన్నారు చైతన్య పబ్లిక్ స్కూల్ ఎదురుగా కూడా నీరు లీకేజ్ అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# 90 ఎం.ఎల్ కోసం వ్యక్తిహత్య




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు అరుంధతి వాడకు చెందిన తేనేపల్లి మోహన్ 59 అనే వ్యక్తిని ఈ నెల 16న జాతర సందర్భంలో మద్యం మత్తులో మండలానికి చెందిన బిల్లు పాటిపల్లి కి చెందిన వెంబడి వెంకటేష్ అనే యువకుడు మద్యం కోసం మాట మాట పెరిగి బండరాయితో మోహన్ ను తలపై కొట్టడంతో కోమాల్లోకి వెళ్లిన మోహన్ అపరమారక స్థితిలోకి చేరుకున్నట్లు స్థానిక పోలీసులు సమాచారం తెలుసుకొని బంధువులకు తెలియజేయడంతో హుటా హుటిన తిరుపతి రుయాకు తరలించగా అక్కడ మృతి చెందినట్లు రైల్వే కోడూరు సిఐ టి బాబు విలేకరులకు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి ఎట్టకేలకు హత్య జరిగిన వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతర కోసమని మోహన్ అనే వ్యక్తి రిటైర్డ్ సి ఐ ఎస్ ఎఫ్ సెక్యూరిటీగా పనిచేసే రిటైర్డ్ అయిన మోహన్ ఈనెల 16న జాతరకు వచ్చి తన సమీప బంధువైన వెంకటేష్ తో మద్యం తాగి రంగనాయకులపేట సమీపంలో అదనంగా 90 ఎం.ఎల్ తాగాలని ఉద్దేశంతో ఇరువురు మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా వెంకటేశ యువకుడు మోహన్ పై బండరాయితో వేయడంతో కో మాకు వెళ్ళిన మోహన్ తిరుపతి రుయా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ తెలిపారు. అదేవిధంగా హత్య చేయబడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు సీఐ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డాక్టర్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతిసదన్ వృద్ధాశ్రమంలో జి.కృష్ణమూర్తి పెళ్లిరోజు వేడుకలు

మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,స్థానిక మిషన్ కాంపౌండ్ నందు గల శాంతి సదన్ వృద్ధాశ్రమంలో ఐటియుసి నాయకులు జి.కృష్ణమూర్తి,పద్మావతమ్మ దంపతులు కేక్ కట్ చేసి తమ పెళ్లిరోజు వేడుకలు జరుపుకొన్నారు. శనివారం వారి పెళ్లిరోజును పురస్కరించుకొని వృద్ధులకు రెండు బియ్యం ప్యాకెట్లు, కూరపర్తి సాయి చైతన్య స్రవంతి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టుకు రెండు బియ్యం ప్యాకెట్లు అందజేశారు. శాంతి సదన్‌లో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు వారికి ఆశీస్సులు అంద జేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



ఈ సందర్భంగా స్టోర్ డీలర్లు మౌలాలి, రఘు, కరాటే మాస్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న జి.కృష్ణమూర్తి, పద్మావతమ్మ దంపతు లకు భగవం తుడు ఆయురా రోగ్యాలను, అష్టైశ్వర్యాలను అందించాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు ఏ.ఆర్.సురేష్, మౌలాలి, రఘు, ఆటో శ్రీరాములు, వెంకటపతి, కోటప్ప, థామస్, స్టోర్ వేణు పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు చైతన్యవంతులు

**శాస్త్రవేత్త డాక్టర్ రూత్**



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు మరింత అభివృద్ధి పథంలోకి వెళ్లి పంటలను పండిస్తున్నారని డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ రూత్ అన్నారు. శనివారం మండలంలోని మండలంలోని కె ఆర్ కండ్రిక గ్రామంలో విలేజ్ టు వైస్ ఛాన్సలర్ కార్యక్రమం చివరి రోజున రైతులతో ప్రత్యేక సమావేశాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ కె గోపాల్ ఆదేశాల మేరకు దత్తత గ్రామమైన కేఆర్ కండ్రికలో విలేజ్ టు వైస్ ఛాన్సలర్ కార్యక్రమాన్ని చివరి రోజున ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో రైతులకు పంట నష్టం అధిక దిగుబడులు పంటలకు వచ్చే తెగుళ్లు తదితర వాటిపై రైతులను చైతన్యపరిచి మేలు వంగడాలను ఏర్పాటు చేసి నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. గత సంవత్సరము నుండి ఎన్ ఎస్ ఎస్ పుట్లగొడుగుల వ్యవసాయం మామిడి, బొప్పాయి తదితర పంటలపై వచ్చే చీడ పీడలను తొలగించి మేలు రకమైన వంగడాలను ఏర్పాటు చేసి రైతులను అభివృద్ధి పదంలో నడిపించేందుకు ఉద్యాన కళాశాల శాస్త్రవేత్తలు సలహాలు ఎన్నో తెలియజేస్తున్నామని తద్వారా రైతులు చైతన్యంతో మంచి పంటలను పండించి ఆదర్శ రైతులుగా ఎదుగుతున్నారని డాక్టర్ రూత్ అన్నారు. పెరట్లో వేసే తోటలో మరియు మిల్లెట్స్ తదితర పంటలపై రైతులను చైతన్య పరుస్తున్నామని ఈ కార్యక్రమం ద్వారా అటు రైతులకు ఇటు విద్యార్థులకు ఎంతో సంతృప్తికరమైన విషయాలు తెలుసుకోవడం ముఖ్య సారాంశం అని సంవత్సరము నుండి రైతులను చక్కటి పంటలను పండించే విధానాలను తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ కె స్వరాజ్యలక్ష్మి, ఎం రామయ్య, రాజేష్ తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, ఆదర్శ రైతు వెంకటరామరాజు, సుదర్శన్ రాజు, తో పాటు కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు రైతులు పాల్గొన్నారు. అనంతరం శాస్త్రవేత్త డాక్టర్ రూత్ ను ఘనంగా రైతులు సన్మానించారు.

# నారాయణ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: విద్యా హక్కు చట్టాన్ని, ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ఇష్టారాజ్యంగా అనుమతి లేకుండానే అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్న నారాయణ యాజ మాన్యం పై చీటింగ్ కేసు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేయాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీఎం ఓబులేసు యాదవ్ డిమాం డ్ చేశారు దుర్గమ్మ టెంపుల్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణ స్కూల్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీఎం ఓబులేసు యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సిద్ధిక్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా 300 అడ్మిషన్స్ వరకు చేశారని తెలిపారు తక్షణమే నారాయణ యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీఆర్ఎస్ వై ఎఫ్ నాయకులు పృథ్వి, సురేంద్ర, కుమార్ పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా చెన్నకేశవ స్వామి కళ్యాణం

### వెలగచర్లలో భక్తులకు కనువిందు - ఘనంగా మూడవ వార్షికోత్సవం



పెనగలూరు, మేజర్ న్యూస్: పెనగలూరు మండలం వెలగచర్ల గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. చెన్నకేశవ స్వామి ఆలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అటు తర్వాత భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, రాత్రి స్వామివారి ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అబ్బిగారి రమణయ్య మాట్లాడుతూ వెలగచర్లలో వెలసిన భూదేవి శ్రీదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం మూడవ వార్షికోత్సవ సందర్భంగా శనివారం నాడు అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించామని, చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో మెదక్ జిల్లా గ్రామస్తులే కాకుండా ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలియజేశారు. స్వామివారి కల్యాణానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు ఎల్లప్పుడూ వారి కుటుంబం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నామని, భవిష్యత్తులో మరింతగా ఆలయాన్ని అభివృద్ధి చేసి మంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లేలా కృషి చేస్తామని, అందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, అలాగే తమకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# మదనపల్లెలో భూ దందా రాయుళ్ల మధ్య ఆధిపత్యపోరు

మొదటిపేజీ తరువాయి







చేసుకుని పెద్దమనుషులుగా చాలా మన అవుతూ, పోలీస్ స్టేషన్లో పంచాయతీలు చేయడం, భూ దంతాలకు పాల్పడుతు అక్రమ మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ క్రమంలో కొండపల్లి ఆనంద్ వర్గం, శేషాద్రి వర్గం మధ్య గత కొంతకాలంగా వర్గ పోరు నడుస్తోంది. రెండు వర్గాల మధ్య భూ దందాలు, సెటిల్ మెంట్లు విషయంలో పొత్తులు కుదరక ఒకరిని చూస్తే మరొకరికి ఈర్ష ద్వేషాలు తారాస్థాయికి పెరిగిపోయాయి. దానికి తోడు ఇటీవల పుంగునూరు శేషాద్రి రామారావు కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని గొల్లపల్లి ఆనంద్ పోటీగా ఏర్పాటు చేశాడు. ఓ పార్టీ నేతల చుట్టూ తిరుగుతూ ఆనంద్ వర్గానికి వార్నింగులు ఇవ్వడం ప్రారంభించాడు. దానికి తోడు భూ దందాల విషయంలో పైచేయిగా వసూళ్లకు పాల్పడుతున్న శేషాద్రిని కట్టడి చేయడం ఆనంద వర్గానికి కష్టంగా మారింది. దీంతో ఎలాగైనా శేషాద్రిని మట్టు పెట్టాలని ఆనంద వర్గం కుట్ర పన్నింది. అనుకున్నట్లే ఆనంద్ ముఠా సభ్యులు సుమారు 20 మందికి పైగా రాత్రి శ్రీవారి నగర్ లోని శేషాద్రి ఇంటికి ఆనంద వర్గీయులు వెళ్లారు. గేటు బీగాలు పగలగొట్టి, తలుపులు ధ్వంసం చేసి, ఇంట్లో నిద్రిస్తున్న శేషును బలవంతంగా అతని మిద్ది పైకి తీసుకెళ్లి కత్తులు వేటకొడవలతో అతి కిరాతకంగా నరికారు. వారి బారి నుండి తప్పించుకుని ఇంట్లోకి వచ్చి గడియ పెట్టుకున్న ఆనంద వర్గీయులు వదలకుండా వెంటపడి శేషాద్రిని తన భార్య కమల, కూతురు రెడ్డెమ్మ సంపదని కాళ్లు పట్టుకునే ప్రాధేయ పడుతున్నా కనికరించకుండానే ఆమె కళ్ళ ముందే అతి కిరాతకంగా హత్య చేసి పారిపోయారు. ఘటన సమాచారం అందుకున్న డి.ఎస్.పి ప్రసాద్ రెడ్డి, సీఐలు వల్లి భాష, యువరాజు, శేఖర్ ఎస్సై వెంకట సుబ్బయ్య తదితరులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పంచినామా అనంతరం పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతుడు శేషాద్రి భార్య కమల ఫిర్యాదుతో ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు పాల్పడ్డ దందాల బ్యాచ్ ఉపయోగించిన కారును, హత్యకు నిందితులు ఉపయోగించిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే హంతకుల కోసం డిఎస్పి ప్రసాద్ రెడ్డి ఆదేశాలతో సీఐలు వల్లి భాష, యువరాజు, శేఖర్ మూడు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం ఖాళీస్తున్నారు.

**శేషాద్రిని 70సార్లు నరికి హత్య చేసిన ప్రత్యర్థులు**

స్థానికంగా ఉండే లిభూ దందాలలి ముఠాలోని సుమారు 20 మంది శేషాద్రిని కత్తులు, వేట కొడవళ్లతో 70సార్లు నరికి అతి కిరాతకంగా హతమార్చారు. జిల్లా ఆస్పత్రి మార్చురీకి వచ్చిన మృత దేహాన్ని పరిశీలించిన వైద్యులు, పోలీసులు 70 కత్తి పోట్లు ఉండడం చూసి విస్తు పోయారు..

**భూ దందాలు, ఆదిపత్య పోరుతోనే శేషాద్రి హత్య : డీఎస్పీ**

పుంగనూరు శేషాద్రిని ప్రత్యర్థులు కొండపల్లి ఆనంద్, చెన్నారెడ్డి, చరణ్, బాష మరి కొందరు వేట కొడవళ్లతో దారుణంగా హత్య చేసింది భూ దందా.. ఆధిపత్య పోరు, ల్యాండ్ సెటిల్ మెంట్లలో విభేదాలొచ్చెనని డీఎస్పీ ప్రసాదరెడ్డి మీడియాకు తెలిపారు. నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం సీఐలు వల్లి భాష, యువరాజు, శేఖర్ గాలిస్తున్నా రన్నారు. హత్యలో ప్రమేయం ఉన్న వారిని ఎవరిని వదిలి పెట్టమని డిఎస్పి తెలిపారు.

# పాఠ్య పుస్తకాల మండల స్టాక్ పాయింట్ తనిఖీ



రాయచోటి, మేజర్‌న్యూస్: రాయచోటిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రాయచోటి మండలానికి విద్యాకానుక -5 క్రింద 2,15,780 పుస్తకాలు రావడం జరిగిందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని పాఠ్యపుస్తకాల స్టాక్ పాయింట్ ను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల పంపిణీలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.డి. ప్రసాద్ బాబు గారు, మండల విద్యాశాఖ అధికారులు బాలాజీ నాయక్, వెంకట శివారెడ్డి, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ , జిల్లా విద్యాశాఖ అధికారి సిసి హబీబ్ పాల్గొన్నారు.

# గొడవలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### డి.ఎస్.పి వినోద్ కుమార్



వేముల. మేజర్‌న్యూస్: వేముల మండల పరిధిలోని రౌడీషీటర్లకు శనివారం పులివెందుల డి.ఎస్.పి వినోద్ కుమార్ వేముల పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గొడవలకు అల్లర్లకు పాల్పడకుండా అందరూ ప్రశాంతంగా ఉండాలని తెలిపారు. అలాగే బాణసంచా కాల్చడం ర్యాలీలు నిర్వహించడం నిషేధమని తెలిపారు. పోలీసు వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎవరైనా గొడవలు గాని అసాంఘిక కార్యకలాపాలకు గాని పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేముల ఎస్సై ధనుంజయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

### బద్వేలు నోడల్ డి.ఎస్.పి. రవికుమార్



కలసపాడు మేజర్ న్యూస్: బద్వేలు నియోజకవర్గం అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయ్యేంతవరకు మండలంలోని ప్రజలు ఎలాంటి సంఘ వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడ కుండా అప్రమత్తంగా ఉండాలని బద్వేలు నోడల్ డిఎస్పి రవికుమార్, పోరుమామిళ్ల సిఐ చిరంజీవి, కలసపాడు ఎస్సై నాగ మురళి తెలిపారు. శనివారం కలసపాడు పోలీస్ స్టేషను ఆవరణం లో మండల పరిధిలోని వివిధ పంచాయతీ లకు చెందిన గ్రామాల్లోని అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ డిఎస్పి రవికుమార్ మాట్లాడుతూ కలసపాడు కాశినాయన పోరుమామిళ్ల మండలాల్లోని ప్రజలు ఎన్నికల కోడ్ నియమ నియమ నిబంధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ అధికారుల ఆదేశాలను పాటిస్తూ ప్రజలు, రాజకీయ నాయకులు శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. ఓట్ల లెక్కింపు రోజు మరియు తర్వాత 144 సీఆర్‌పిసి ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంటున్న విషయం గుర్తు చేసుకుని ఎక్కడా కూడా గుంపులు గా ఉండడం , ఫైర్ క్రాకర్స్ పేల్చడం లాంటి చర్యలకు పాల్పడకూడదని తెలియజేశారు. ఫలితాల అనంతరం గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు, గొడవలు, రెచ్చగొట్టే మాటలు మాట్లాడి ఘర్షణలు సృష్టిస్తే నాన్ బెయిలబుల్ కేసునమోదు చేసి, రౌడీ సీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

# కౌంటింగ్ సిబ్బందికి మొదటి విడత ర్యాండమైజేషన్

మొదటిపేజీ తరువాయి

శిక్షణా తరగతులకు గైర్హాజరు అయిన సిబ్బంది పై ప్రజాప్రాతినిధ్య చట్టం −1951 ప్రకారము కఠిన చర్యలు తీసుకోడం జరుగుతుందన్నారు. మొదటి ర్యాండమైజేషన్ ద్వారా విధులను కేటాయించిన వారికి.. జూన్ 2వ తేదీన రెండవ ర్యాండ మైజేషన్, జూన్ 4వ తేదీన ఉదయం 5 గం లకు 3వ ర్యాండ మైజేషన్ నిర్వహించి.. ఈ ఏ టేబుల్ లో కౌంటింగ్ నిర్వహించాలో తెలపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో పాటు సీపీఓ వెంకట్రావు, డీఆట విజయ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియాను అరికట్టండి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని వేంపల్లెలో జరుతున్న అక్రమ మట్టి మాఫియాను అరికట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బిజెపి నేతలతో కలసి పట్టణ శివారులోని ఏపి గురుకుల పాఠశాల స్కూల్ వెనుక భాగన ఉన్న మట్టి తరలింపు ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేంపల్లె పట్టణానికి చెందిన ఎంపిటిసి భోజనపల్లి భారతితో పాటు మరికొంత మంది కలసి అక్రమంగా మట్టిని తవ్వి రోజు రాత్రి పూట వాళ్ళకి సంబంధించిన టిప్పర్లు, ట్రాక్టర్ల సహాయంతో ఎటువంటి రాయల్టీ కట్టకుండా మట్టిని తోలుతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటించి అధికారులను తమ ఆధీనంలో వున్నట్లుగా తాము ఏమి చేసినా, ఎంత మట్టి తోలినా అడిగేవాడు ఎవడు అనే రీతిలో వ్యవహరిస్తూ, ఇష్టం వచ్చినట్లుగా మట్టిని తోలటం జరుగుతోందన్నారు. ప్రకృతి ప్రసాదించిన వనరులను తమకు ఇష్టం వచ్చినట్లుగా అమ్ముకోవటానికి వారికి అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వానికి తూతూ మంత్రంగా ఒక చలానా కట్టి తమకు ఇష్టం వచ్చినట్లు మట్టిని రాత్రి, పగలు తేడా లేకుండా మట్టిని తరలిస్తూ ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. తనకు ఉన్న ప్రభుత్వ అనుమతికి కాలం చెల్లినప్పటికీ రాష్ట్ర స్థాయిలో మాకు పలుకుబడి వున్నది అన్నట్లుగా ఒకచేతికి షర్మిలా పేరు మరొక చేతికి భారతి పేరు టాటు వేయించుకుని మమ్మల్ని ఎవరు ఆపేది అన్న రీతిలో వేరే వాళ్ళు ఎవరు మట్టి తోలుకోకూడదు పూర్తి స్థాయి అధికారం మాకే వుంది అన్నట్లుగా ఉండటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్వంత నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున మట్టి మాఫియా చెలరేగి పోతుంటే అధికారులు చోద్యం చూడడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా రెవిన్యూ, మైనింగ్ అధికారులు దృష్టి సారించి ప్రభుత్వానికి రావాల్సిన కోట్ల రూపాయల అదాయానికి గండి కొడుతున్న మట్టిమాఫీయాను అరికట్టాలని కోరారు. గతంలో ఎన్నో సార్లు పత్రికల్లో ప్రసార సాధనాల్లో ఈ మట్టి మాఫియా గురించి వచ్చినప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. వేంపల్లె పట్టణంతో పాటు చుట్టూ ప్రక్కల ఎవరూ ఇల్లు కట్టుకోవాలన్న, పొలాలకు దారి వేసుకోవాలన్న వారు ఎంత అడిగితే అంత చెల్లించి మట్టి తోలుకోవాల్సినటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ మట్టి మాఫియాని అడ్డుకోకపోతే భావి తరాల వాళ్ళు మట్టిని ఫోటోలలో చూసుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో భాజాపా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించేందు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, సుస్మా, విజయలక్ష్మి, రామచంద్రారెడ్డి, మహేశ్వరరెడ్డి, సునీల్, చరణ్ శివ, లక్ష్మమయ్య, నవీన్, ప్రసాద్ రెడ్డి, పవన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ మాతమ్మ జాతర

## పెద్ద కారంపల్లిలో అంబరాన్నంటిన సంబరాలు





రాజంపేట, మేజర్ న్యూస్ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా పెద్ద కారంపల్లి గ్రామ పచాయతీలోని అరుంధతి వాడలో భక్తుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న శ్రీశ్రీశ్రీ మాతమ్మ జాతర మహోత్సవాలు అంగ రంగ వైభవంగా ఆలయ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. సుమారు ఏడు దశాబ్దాల తర్వాత జరుగుతున్న ఈ జాతరకు అన్ని విధాలుగా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్న ప్రవాస భారతీయుడు కేకే రెడ్డి సహాయం వెలకట్టలేనిదని ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజుల నుండి జరుగుతున్న జాతర మహోత్సవం సందర్భంగా మాతమ్మ ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసి చలువ పందేళు ఏర్పాటు చేశారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. సుమారు ఆరు రోజులు పాటు జరిగే ఈ జాతర మహోత్సవానికి అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.సుమారు 7 దశాబ్దాల తర్వాత జరుగుతున్న జాతరకు ఎన్ఆర్ఐ కేకే రెడ్డి శ్రీమతి మన్నూరు రామలక్ష్మమ్మ, కీర్తిశేషులు మన్నూరు నారాయణరెడ్డి చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా మాతమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. సాంప్రదాయ పద్ధంగా ప్రజలు ఈ జాతర మహోత్సవాన్ని జరుపుకోవడం విశేషం. విదేశాల్లో స్థిరపడిన వారు సైతం ఈ జాతరకు రావడం విశేషం.ఊరు ప్రజలు అయిదు రోజులు జరిగే ఈ జాతరకు గ్రామ ప్రజలు బంధువులను, స్నేహితులను జాతర కు ఆహ్వానించి శ్రీ శ్రీ శ్రీ మాతమ్మ తల్లికి మొక్కు బడులు తీర్చుకుంటున్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా తప్పదు

## మున్సిపల్ కమిషనర్ జి.రమణారెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పురపాలక సంఘ పరిధి లో ఉన్న అన్ని రకాల వ్యాపార సంస్థల యజమానులకు మరియు ప్రజలకు పట్టణంలో 120 మైక్రాన్ లోపల ఉన్న అన్ని రకమైన ప్లాస్టిక్ కవర్లను మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు నిషేదించడమైనదని శనివారం పులివెందుల మున్సిపల్ కమిషనర్ జి.రమణారెడ్డి తెలిపారు. పట్టణంలో ఉన్న వ్యాపార సంస్థల యజమానులు ప్లాస్టిక్ బదులు వాటి స్థానంలో గుడ్డ సంచులు, జనపనార సంచులను గాని మరియు ఇతర బయోడిగ్రేడబుల్ వంటివి వాడవలెనని తెలియజేశారు. ఎవరైనా వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడినట్లయితే వారికి 5000 నుండి 40 వేల వరకు జరిమానా విధించబడునని వినియోగదారుడు కూడా వాడినట్లయితే 500 జరిమానా విధించబడునని తెలిపారు. అలాగే పట్టణంలో ఉన్న అన్ని టిఫిన్స్ సెంటర్లు ప్రధాన హొటల్స్‌లో ఇడ్లీ తయారు చేయుటకు గుడ్డను మాత్రమే వాడవలెనని మరియు పట్టణ ప్రజలకు నాణ్యమైన పదార్థాలు అందించవలనని ప్లాస్టిక్ వాడకం తగ్గించవలనని వాటి స్థానములో అరటి ఆకులు గాని విస్తరాకులు గాని వాడవలెనని తెలిపారు. అలాగే పట్టణంలో ప్లాస్టిక్ వాడకం నియంత్రించుటకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ టీముల ద్వారా పట్టణంలో అన్ని వ్యాపార సంస్థలను తనిఖీ చేయడం జరుగుతున్నదని తనిఖీ చేసిన సమయంలో ప్లాస్టిక్ వాడకం గమనించినట్లయితే వారిపై భారీగా జరిమాన విధించి చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించి ప్లాస్టిక్ రహిత పులివెందుల స్వచ్ఛ పులివెందుల ఏర్పాటు చేసుకొనుటకు సహకరించవలెనని ఆయన కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ టి.మురళీధర్, శానిటేషన్ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్య పఠనంతో విలువలు పరిమళిస్తాయి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పౌరగ్రంథాలయశాఖ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు బాల బాలికల గ్రంథాలయం ఆధ్వర్యం లో వసంత పేట మునిసి పల్ హై స్కూల్ నందు నిర్వహి స్తున్న వేసవి విజ్ఞాన శిబిరానికి శనివారం 29 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సాహిత్య అకా డమీ గ్రహీత డికె చదువులబాబు విచ్చేసి విద్యార్థులకు పద్యాలను నేర్పించారు. ఈ సందర్భంగా పద్యాలు పంచడం వల్ల పఠనాశక్తి, భాష మీద పట్టు అభివృద్ధి చెందుతాయని వేమక, సరతే." వెలుగు బాల వంటి శతక పద్యాలు. మంచిని బోధిస్తాయని మంచీ చెడువిచక్షణ తెలియజేస్తాయని అభిప్రాయపడ్డారు విద్యార్థులకు పద్యాలతో పాటు కథలను వివరించారు. రిటైర్డ్ వైమానిక దళ ఎ. ఇ వెంకటకొండయ్య విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌ను బోధించారు. తర్వాత విద్యార్థులు జిరాఫీ చెస్, ఖోఖో, క్యారంబోర్డు ఆటలలో పాల్గొన్నారు కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిమెంట్ ఇబ్రాం సాహెబ్ అద్యాప కుడు గోపీనాయక్ డ్రాయింగ్ మాస్టర్ సుభాష్, రెహ్మాన్ ఖాన్, సారమ్మ పాల్గొన్నారు.

# గ్రామదేవత ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



పెద్దమండ్యం, మేజర్ న్యూస్, మే25: పెద్దమండ్యం మండల ములోని కుశవాతి నది ఉత్తర తీరాన వెలసిన గ్రామ దేవత శ్రీ ఎల్లమ్మ గ్రామదేవత కు శనివారం గ్రామ పురోషితులు మణి కంఠ స్వామి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ పుష్పాలు తో అలంకరించి, వేద మంత్రాలతో పూజలు చేసి అభిషేకం నిర్వహించారు. అనంతరం రాత్రి మహిళలు దీలు బాణాలుతో ప్రత్యేక అలంకరణ చేసి పుర వీధుల్లో మంగళ వాయిద్యలతో, చక్కభజనాలతో, పిల్లన్న గ్రోవులతో, కోలాటలతో అమ్మవారిని ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# గ్రంథాలయంలో చదువుకో... నేర్చుకో



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని గ్రంథాలయంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించడానికి విద్యార్థుల చేత శనివారం దేశభక్తి గీతాలు ఆలపించారు, నీతికథలు, చదివించారు. విజేతల జీవితాల గురించి గ్రంథాలయంలో విద్యార్థులు పుస్తకాలు చదివారు అనంతరం గ్రంథా లయ అధికారి ఎం సుధాకర్ మాట్లాడుతూ వేసవిలో పిల్లలు గ్రంథాలయానికి వచ్చి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇప్పుడు ఎక్కువగా పిల్లలలో ఎక్కువమందికి కళ్ళజోడు పెట్టుకుంటున్నారని టీవీ, సెల్‌లు వదిలి గ్రంథాలయానికి వచ్చే విధంగా విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



పులివెందుల. మేజర్ న్యూస్: పులివెం దుల నియోజకవర్గంలోని తొండూరు మండలం సంత కోవ్వురు పంచాయతీ పరిధి లోని పోతలపల్లె గ్రామానికి చెందిన వడ్డమాని రామసుబ్బారెడ్డి అనే రైతు శుక్రవారం రాత్రి తోట వద్ద ప్రమాదశాత్తు విద్యుత్ షాక్‌తో మరణించాడు. రైతు మృతదేహాన్ని శనివారం ఉదయం పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. విషయం తెలుసు కున్న తొండూరు మండల వైయస్ఆర్సీపీ ఇన్చార్జి వైయస్ మదన్మోహన్ రెడ్డి, మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డి, బాల గంగిరెడ్డి, గంగరాజు, గంగిరెడ్డి మృతుని బంధువులను పరామర్శించారు.

## శ్రీ గండి వీరాంజనేయ స్వామి అన్నదాన పథకానికి రూ. 1,19, 060 విరాళం



కడప, మేజర్‌న్యూస్: రాయలసీమలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం చక్రాయపేట మండలం, మారెళ్ల మడక పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ గండి వీరాంజనేయ స్వామి ఆలయం నందు శనివారం వేంపల్లి మండలం అలవలపాడు గ్రామానికి చెందిన కీర్తి శేషులు పేరం చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థ వారి కుమారులు విష్ణువర్ధన్ రెడ్డి చక్రపాణి రెడ్డిలు శ్రీ గండి వీరాంజనేయ స్వామి అన్నదాన పథకం గాను 1,19,600 రూపాయల చెక్కును అసిస్టెంట్ కమిషనర్ అలవలపాడు ముకుంద రెడ్డి గండి చైర్మన్ కావలి తేజాలకు ఈ అన్నదాన దానానికి సంబంధించి డబ్బులను వారి చేతికి అందజేసినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ అనుగుణపాటి ముకుందారెడ్డి తెలిపారు. వీరికి దేవస్థానం తరపున ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ నిత్య అన్నదానం దాతలకు ఆంజనేయ స్వామి వారి పట్ల ఎల్లవేళలా ఉంటారని తెలిపారు.

## ఇనగలూరు గ్రామంలో పోలీస్ తనిఖీలు



తొండూరు. మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం లోని తొండూరు మండలం ఇనగలూరు గ్రామంలో ఎస్ఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇనగలూరు గ్రామంలో అనుమానం ఉన్న ఇళ్లల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జరగబోయే ఎలక్షన్ కౌంటింగ్ సందర్భంగా ఎవరు కూడా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా పోలీస్ ఆదేశాలను పాటించకుండా గొడవలు గాని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు ఏఎస్ఐ రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అలంకారప్రాయంగా

# విద్యుత్ దీపాలు

### గత వారం రోజులుగా వెలగని దీపాలు

### నిర్లక్ష్య ధోరణిలో మున్సిపల్ అధికారులు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి సుందరీ కరణ పనులు చేసింది. అయితే అధికారుల నిర్లక్ష్యం వల్ల సుందరీకరణ పనులు వ్యర్థమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు గత వారం రోజులుగా రింగ్ రోడ్డులో వెలగడం లేదని పాదచారులు పేర్కొంటున్నారు. కదిరి రింగ్ రోడ్డు నుంచి కడప రింగ్ రోడ్డు వరకు విద్యుత్ దీపాలు వెలగడం లేదు. దీనివల్ల సాయంత్రం సమయంలోను తెల్లవారుజామున వాకింగ్ చేసేటటువంటి ప్రజలకు విష పురుగుల నుంచి ప్రమాదాలు ఎదురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు పట్టించుకోవడమే లేదని ప్రజలు అంటున్నారు. మున్సిపల్ సిబ్బంది ఈ మధ్యకాలంలో ప్రతి విషయంలోనూ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని దీనిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీ లో చాలావరకు కాలనీలలో కూడా విద్యుద్దీపాలు వెలగడం లేదని దీనిపై మున్సిపల్ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కూడా సిబ్బంది పట్టించుకోవడంలేదని పేర్కొంటున్నారు. వర్షాలతో ఉక్క పోత ఎక్కువగా ఉందని దీనివల్ల విషపురుగులు, సర్పాలు బయటకు వస్తున్నాయని ఎక్కడ చూసినా చీకటి ఉండడం వల్ల ఇప్పటికే చాలామంది వాటిని బారిన పడ్డారని ప్రజలు అంటున్నారు. వీధులలోని విద్యుదీపాలు సరిగా పనిచేస్తే విషపురుగులను గమనించి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటారని దీని వల్ల వాటి బారిన పడకుండా తమ ప్రాణాలను కాపాడుకుంటారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సిబ్బందిని అప్రమత్తం చేసి విద్యుత్ దీపాలు ఎక్కడ వెలుగకున్న ప్రజలు చేసే ఫిర్యాదుల మేరకు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## బోలేవార్డ్‌లో నిలిచిన వర్షపు నీరు

### పాదచారుల అవస్థలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలో కోట్లాది రూపాయల ధనం వెచ్చించి అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన సెంట్రల్ బోలెవార్డు పరిస్థితి అగమ్యగోచరం గా మారింది. కోట్ల రూపాయల ధనాన్ని వెచ్చించి నిర్మించిన ఈ రహదారిలో ప్రస్తుతం చిన్నపాటి వర్షానికే బురద నీరు చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. వర్షపు నీరు బయటకు వెళ్లకుండా ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ఆ వర్షపు నీటి వల్ల ఏర్పడిన బురద వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతోందని ప్రజలు అంటున్నారు. వాహనాలు అటు ఇటు తిరుగుతూ ఉన్నప్పుడు ఆ బురద పాదచారులపై పడుతోందని వీటిపై ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి వర్షపు నీరు అక్కడి నుంచి బయటకు ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రంలో ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు జరగాలి

మొదటిపేజీ తరువాయి



ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు.జూన్ 4వ తారీఖు జరగబోయే కౌంటింగ్ ప్రక్రియ నిరంతరాయంగా జరిగేలా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు జరగాలన్నారు. ఈ తనిఖీ లో డిఆర్ఓ సత్యనారాయణరావు, 6 అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్ ఓ లు, ఏ ఆర్ ఓ లు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు లేక్ ఫ్రంట్‌లో ప్రత్యేక సాంస్కృతి కార్యక్రమాలు



పులివెందులటౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని డా.వైయస ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం 5.40 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు మాస్టర్ కిషోర్, కిషోర్ డ్యాన్స్ అకాడమీ, కడప వారిచే ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడునని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా ఆయన కోరారు.

# ప్రాణభయం ఉంది కాపాడండి సారూ!

మొదటిపేజీ తరువాయి

వృద్ధురాలని కూడా చూడకుండా తనపై చేయి చేసుకోవడమే కాక, నాలుగు తులాల సరుడు, ఐదు గ్రాముల కమ్మలు, ఒక సెల్ ఫోన్‌ను దౌర్జన్యంగా అపహరించారని ఆరోపించారు. కువైట్‌లో ఉన్న తన చిన్న కుమారుడిని స్వదేశానికి పిలిపించి ఆస్తి తన పేరిట రాయించాలని, లేకపోతే చంపుతామని బెదిరించారని, భర్త మరణించి మన్నూరులో ఒంటరిగా ఉన్న తనపై హత్యాయత్నం చేసేందుకు కోడలు కుట్ర పన్నుతోందని, పోలీసులు తనకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. తనపై జరిగిన కిడ్నాప్ పై తన కుమారుడు శ్రీనివాసులు రెడ్డి ఆన్లైన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారని, పోలీసులు స్పందించి తన కోడలి నుంచి తనకు రక్షణ కల్పించి, కిడ్నాప్ చేసి దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కేసులు నమోదు చేసి న్యాయం చేయాలని బోరున విలపించారు.

### పోలీస్ అధికారులు ఉన్నారంటూ బెదిరింపులు

తమ వెనకాల తమ బంధువులైన పోలీస్ అధికారులు ఉన్నారని, మీరు ఎన్ని కేసులు పెట్టుకున్న ఎవరు ఏమీ చేయలేరని గతంలోనే తనపై తన కోడలు, కోడలికి బావ అయిన వ్యక్తి బెదిరింపులకు దిగుతూ దాడులు చేశారని, ఆ సమయంలో కూడా తాను జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశానని, అయినా ఎటువంటి స్పందన లేదని, మరి తప్పులు చేసే వారికి బంధువులైన కొందరు అధికారులు వారికి వత్తాసు పలుకుతుంటే మరి మాలాంటి ఏ దిక్కు లేని వారికి ఎవరు న్యాయం చేస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరు మీద ఉన్న స్థలాలు కాజేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నిస్తున్నారని, అలాగే భార్యాభర్తల విషయమై కేసు కోర్టులో జరుగుతుందని, న్యాయం ఏమిటో కోర్టు వారే తెలుస్తారని, అయితే అంతలోపే తనని ఇలా ఇబ్బందులు పాలు చేసి, తన కొడుకుని ఇండియాకి రప్పించి చంపాలని ప్రయత్నిస్తున్నారని, కావున తన కోడలు నుండి వారి తరపు బంధువుల నుండి తమకు రక్షణ కల్పిస్తూ న్యాయం చేయాలని పోలీస్ అధికారులు వేడుకున్నారు.

### సిఐడి అంటూ కువైట్ కి ఫోన్లు చేస్తున్నారు

తాము సిఐడి అధికారులమని, మీ భార్య మాకు ఫిర్యాదు చేసిందని, మీరు కలిసి ఉండకపోతే ఇబ్బందులు తప్పవని కొందరు తనకు ఫోన్ చేసి పదేపదే వివిధ రకాలుగా మాట్లాడుతున్నారని కువైట్ లో ఉన్న బాధితురాలు కొడుకు శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అసలు భార్యాభర్తలకు సంబంధించి కేసు కోర్టులో జరుగుతుందని, తాము ఏ తప్పు చేయలేదని నిరూపించుకోవాలని చెప్తున్నా, తాము సిఐడి అధికారులు కాబట్టి కువైట్ సిఐడి అధికారులతో మాట్లాడి ఏమి చేయాలో అది చేస్తామని బెదిరిస్తున్నారని, ఒక కుటుంబ సమస్యకు సిఐడి అధికారులకు సంబంధం ఏమిటో అర్థం కావడం లేదని, మరి కోర్టులో జరుగుతున్న కేసులు, తన భార్య తనపై తన అమ్మపై పెట్టిన కేసులపై పోలీసులు ఇదివరకే కేసులు నమోదు చేసి అరెస్టు చేశారని, ప్రస్తుతం ఆ కేసు కోర్టులో జరుగుతుందని, మరి సిఐడి అధికారులు అంటూ కువైట్ లో ఉన్న మమ్మల్ని బెదిరించడం ఏమిటో అర్థం కావడం లేదని, అసలు విచారణలో ఉన్న కేసు విషయంలో సంబంధం లేని వ్యక్తులు తమకు ఫోన్ చేసి మానసికంగా హింసిస్తున్నారని శ్రీనివాసులు రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయబోతున్నామని, మరి మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులు చేస్తున్న వారికి మద్దతుగా కొందరు బంధుత్వం ఉన్న అధికారులు వత్తాసు పలుకుతూ, కేసుల్లో ఎటువంటి పురోగతి లేకుండా వెనక ఉండి నడిపిస్తున్నారని, మరి సామాన్యుడికి న్యాయం జరగలేని పరిస్థితుల్లో తమకు ఆత్మహత్య తప్ప వేరే దారి లేదని, ఇక వృద్ధురాలైన తన తల్లిని నాలుగు రోజుల కిడ్నాప్ చేసి నరకం చూపించి, ఒంటి మీద ఉన్న బంగారు లాక్కొని రోడ్డుపైన వదిలేయడం చూస్తుంటే, తాము ఇంటికి వస్తే తమను బతకనిస్తారా అని ఆయన ప్రశ్నించారు. తమపై ఎన్ని దాడులు జరుగుతున్నా బెదిరింపులు వస్తున్న అందుకు కారకులైన వారు మాత్రం దర్జాగా బయట తిరుగుతున్నారని, తాము మాత్రం భయంతో వారి వద్ద దాడులకు గురవుతూ బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామని ఆయన తెలియజేశారు. మరి పోలీసు ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో తమకు చావు తప్ప వేరే దారి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా హర్షవర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని కదిరి రోడ్డు నందు గల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ సమావేశ మందిరంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ దేశ తిప్పారెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రాజకీయంగా హర్షవర్ధన్ రెడ్డి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు.రాజకీయాలతో పాటు సమాజసేవ కార్యక్రమాలలో తనదైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.అనంతరం హర్షవర్ధన్ రెడ్డి మిత్ర బృందం మాట్లాడుతూ ప్రతి ఏడాది హర్ష పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.ఈ ఏడాది అపెక్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, బీపీ,షుగర్, ఇతర జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు, నాయకులు హర్ష మిత్ర బృందం పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ రికవరీ

**బాధితునికి అప్పగించిన రాయచోటి పోలీసులు**

**పోలీస్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు**



రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణంలోని బోస్ నగర్ లో నివాసముండే సుబ్బరాయుడు గత రెండు రోజుల కిందట లక్ష 50వేల రూపాయలు విలువ చేసి ఐ ఫోన్ 15 ప్రో మాక్స్‌ను పోగొట్టు కున్నాడు. బాధితుడు సంబంధిత విషయాన్ని రాయచోటి అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వెంటనే సీఐ సంబంధిత విషయమై ఎస్ఐ భక్తవత్సలం కి ఆదేశాలు జారీ చేశారు.రంగంలోకి దిగిన ఎస్ఐ భక్తవత్సలం మరియు సిబ్బంది తక్కువ సమయంలోనే ఐఫోన్ తో పాటు మరికొన్ని సెల్ ఫోన్ లను రికవరీ చేశారు. శనివారం నాడు ఫోన్ పోగొట్టుకున్న బాధితుడిని స్టేషన్ కు పిలిచి సెల్ ఫోన్ కి సంబంధించి పూర్తి వివరాలు పరిశీలించి దొరికిన సెల్ ఫోన్ సుబ్బరాయుడుదే అని నిర్ధారించుకున్న తర్వాత బాధితునికి అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ తన సెల్ ఫోన్ పోగొట్టుకున్న 3 రోజుల వ్యవధిలోనే అప్పగించిన రాయచోటి పట్టణ పోలీసు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జగన్, సురేంద్రలు పాల్గొన్నారు.

# వేసవిలో పచ్చి మామిడి తింటే.. ఆరోగ్య ప్రయోజనాలెన్నో!



వేసవిలో పచ్చి మామిడి విరివిగా దొరుకుతుంది. వీటితో సంవత్సరానికి సరిపడా ఆవకాయని పెట్టుకోవచ్చు. లేదా జ్యూస్‌ల్లో ఉపయోగించడమో, ఇతర స్పెషల్ డిషెస్ తయారుచేయడమో చేస్తుంటారు. అలాగే పచ్చిమామిడి ముక్కలపై ఉప్పు, కారం చల్లుకుని యమ్మీగానూ తింటారు. ప్రత్యేకించి వేసవిలో లభించే ఈ పచ్చి మామిడిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మరి ఈ మామిడి వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందామా..!

పచ్చి మామిడిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది హిమోఫిలియా, రక్తహీనత వంటి ప్రమాదాలను తగ్గించడంలో కీలకంగా వ్యవహరిస్తుందని వైద్యులు చెబుతున్నారు.

రక్తం గడ్డ కట్టడాన్ని నిరోధిస్తుంది.

పచ్చి మామిడిలో కెరోటినాయిడ్స్ అధికంగా ఉండటం వల్ల కంటిచూపు మెరుగుపడేలా సహాయపడుతుంది. వేసవిలో పచ్చి మామిడిని తినడం వల్ల డీహైడ్రేషన్‌కు గురికాకుడా ఉంటారని వైద్యులు సూచిస్తున్నారు.

పచ్చిమామిడి అజీర్తి సమస్యల్ని తగ్గిస్తుంది.

పచ్చిమామిడిలో విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఎంతగానో దోహదపడతాయి.

# శరీరంలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరిగాయంటే పరిస్థితి ఏంటి..!




అధిక బరువు శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడానికి దారితీస్తుంది. కండర కణాలతో పోలిస్తే కొవ్వు కణాలు ఎక్కువ యూరిక్ యాసిడ్ ఉత్పత్తి చేస్తాయి.

శరీరంలో ఏ వ్యవస్థ సరిగా పనిచేయాలన్నా సరైన పోషకాలు కావాలి. ఏది సరిగా పనిచేయకపోయినా ఆ వ్యవస్థ దెబ్బతింటుంది. కొన్ని ఆరోగ్య పరిస్థితులు, ఆహారం జన్యశాస్త్రం అధిక స్థాయిలో యూరిక్ యాసిడ్ కు కారణమవుతాయి. యూరిక్ యాసిడ్ అనేది ప్యూరిన్లను కలిగి ఉన్న ఆహారాన్ని జీర్ణం చేయడం వల్ల కలిగే సహజ వ్యర్థ ఉత్పత్తి. శరీరం మూత్రపిండాలు, మూత్రం ద్వారా యూరిక్ యాసిడ్ ను ఫిల్టర్ చేస్తుంది. ప్యూరిన్ ను ఎక్కువగా తీసుకుంటే లేదా శరీరం ఉప ఉత్పత్తిని తొలగించకపోతే యూరిక్ యాసిడ్ రక్తంలో పేరుకుపోతుంది.

యూరిక్ యాసిడ్ అనేది ప్యూరిన్‌లను కలిగి ఉన్న ఆహార పదార్థాల విచ్ఛిన్నం ద్వారా ఏర్పడే సహజ వ్యర్థ ఉత్పత్తి. ఈ యాసిడ్‌ని నియంత్రించడం వల్ల శరీరానికి చాలా అవసరం. అయితే అధికంగా పెరగడం కిడ్నీ స్టోన్స్ వంటి ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. యూరిక్ యాసిడ్ స్థాయిలను నిర్వహించడం చాలా ముఖ్యం.

యూరిక్ యాసిడ్ అనేది ప్యూరిన్ రిచ్ ఫుడ్ జీర్ణక్రియ ఉప ఉత్పత్తి, ప్యూరిన్లు కొన్ని ఆహారాలలో సహజంగా సంభవించే పదార్థాలు, శరీరంలో ఏర్పడతాయి. విచ్ఛిన్నమవుతాయి. శరీరం మూత్రపిండాల ద్వా యూరిక్ యాసిడ్‌ను ఫిల్టర్ చేసి మూత్ర విసర్జిస్తుంది. పురుషులు 3.4 నుండి 7 మిల్లీ గ్రాములు డెసిలీటర్ స్త్రీలు 6మిమీ వరకూ ఉంటుంది. అయినప్పటికీ ఇది 3.5 నుంచి 7.2 మధ్య ఉంటుంది. చాలా రకాల పండ్లలో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి. ఉచితంగా తీసుకోవచ్చు. కూరగాయల్లో కూడా ఇది ఉంటుంది. దోసకాయలు, క్యారెట్లు, ఆఖు కూరలు వంటి వాటిలో ఎ్కకువగా ఇది ఉంటుంది. పాలు, పెరుగు, చీజ్ వంటి తక్కువ కొవ్వు పాల ఉత్తపత్తుల్లో కూడా ఇది మామూలుగా దొరుకుతుంది.

# మహిళలూ ... ఈ విటమిన్లు అందేలా చూసుకోండి!




ఆరోగ్య పరిరక్షణలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. మహిళలు తమ డైట్‌లో కచ్చితంగా పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మహిళలు వయస్సు పెరిగే కొద్దీ అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. రుతుస్రావం నుంచి ప్రెగెన్సీ, డెలివరీ, మెనోపాజ్ వరకూ ఇలా శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. రక్తహీనత, నీరసం, అలసట, తలనొప్పి, రోగ నిరోధకశక్తి తగ్గటం, ప్రెగెన్సీ సంబంధిత రుగ్మతలు, రొమ్ము క్యాన్సర్, ఆర్థరైటిస్, ఓవేరియన్, పాలీసిస్టోసిస్ వంటి సమస్యలతో ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారు. వయస్సు రీత్యా మహిళలకు శరీరంలో వచ్చే మార్పుల కారణంగా వారికి పలు రకాల విటమిన్లు అవసరమవుతాయి. మగవారితో పోలిస్తే మహిళలకు ప్రత్యేకంగా కొన్ని విటమిన్లు అవసరమవుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

విటమిన్-ఎ : మహిళల ఆరోగ్యానికి విటమిన్షఎ కీలకమైంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉండటానికి 'ఎ' విటమిన్ తీసుకోవటం అత్యంత అవసరం. దీనికోసం టమోటా, క్యారెట్, బొప్పాయి, గుమ్మడికాయ, పాలకూర, చేపలు, పాలు, గుడ్లు, పుచ్చకాయ వంటివి ప్రతిరోజూ తీసుకుంటుండాలి.

విటమిన్-సి : రోగ నిరోధక శక్తికి పెంపొందించుకోవటానికి తప్పకుండా రోజువారీ డైట్‌లో తీసుకోవాలి. ఇది రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులను నిరోధిస్తుంది. గర్భిణులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్యానికి ఇది ఎంతో అవసరం. ఇది సిట్రస్ ఫ్రూట్స్, బంగాళా దుంపలు, స్ట్రాబెర్రీస్, టమాటో, జామ, ఉసిరి వంటి వాటిలో లభిస్తుంది.

విటమిన్-డి : శరీరంలో కాల్షియం పెరుగుదలకు అవసరమైన 'డి' విటమిన్ మహిళల ఆరోగ్యానికి అత్యంత అవసరం. వయస్సుపైబడే కొద్దీ కీళ్ల అరుగుదల, కీళ్ల నొప్పులు వంటివి రాకుండా ఉండేందుకు విటమిన్-డి తీసుకోవటం అవసరం. ఇంటిపట్టునే ఉండే గృహిణుల్లో ఈ విటమిన్ ఎక్కువగా లోపిస్తుంది. అలాంటివాళ్లు రోజుకు కాసేపు ఎండలో ఉండటం అవసరం.

విటమిన్-బి3 : కణాల పనితీరు, పోషకాలను గ్రహించటంలో, నాడీ వ్యవస్థ పనితీరులో 'బి3' విటమిన్ కీలకం. ఇది ట్యూనా చేపలు, వేరుశెనగలు, పుట్టగొడుగులు, గోధుమలు, పాలు, గుడ్లు, బీన్స్ వంటి వాటిలో ఉంటుంది.

విటమిన్-బి6 : హార్మోన్ల ఉత్పత్తికి, మెదడు ఆరోగ్యానికి, రక్తహీనత వంటి సమస్యలను నివారించటానికి విటమిన్-బి6 అవసరం. దీనికోసం డ్రైఫ్రూట్స్, నట్స్, ఎగ్స్, ముడి ధాన్యాలు, బీన్స్, అరటిపండ్లు, మాంసం, ఓట్లు వంటివి తీసుకోవాలి.

విటమిన్-బి9 : ముఖ్యమైన విటమిన్లలో 'బి9ః(ఫోలిక్ యాసిడ్) కూడా ఒకటి. ఇది గర్భిణుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది ఆకుకూరలు, బీన్స్, పప్పు ధాన్యాలు, అరటిపండ్లు, చేపల్లో ఎక్కువగా ఉంటుంది.

విటమిన్-బి12 : మహిళల్లో రక్తహీనత తగ్గటానికి విటమిన్-బి 12 తీసుకోవడం అవసరం. ఇది రక్త కణాలు ఏర్పడటానికి, మెటబాలిజం రేటును పెంచటానికి ఉపయోగపడుతుంది. ఇది చేపలు, పాలు, గుడ్డు, మాంసం, పెరుగు వంటి పదార్థాల్లో అధికం.

# కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మేలు



కొబ్బరినీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. లేత కొబ్బరి నీళ్లలో అనేక సూక్ష్మ పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్, పొటాషియం, సోడియం అత్యధికంగా ఉండి శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెంచి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ నీటిలోని కాల్షియం ఎముకల్ని, పళ్ళను దృఢంగా ఉంచి, కండరాల బలోపేతా నికి సహకరిస్తుంది. శరీరంలో సహజ లవణాల్ని కోల్పోయినప్పుడు కలిగే అలసట నుంచి కొబ్బరి నీరు కాపాడుతుంది. విరోచనాలతో ఇబ్బంది పడేవారు శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు కొబ్బరి నీరు తాగాలి. మెగ్నిషి యం, క్యాల్షియం, పొటాషియం, సోడియం వంటి పోషకాలు ఉన్న కొబ్బరి నీరు తాగడం వల్ల గర్భవతులకు మల బద్దకం, జీర్ణకోశంలో సమస్యలు తలెత్తవు. పాలిచ్చే తల్లులు ఈ నీళ్లు తాగితే పాల ద్వారా వారి బిడ్డలకు ఈ పోషకాలు అందుతాయి. కొబ్బరి నీరు తల్లి పాలలో చేరి లారిక్ యాసిడ్‌ను పెంచుతుంది. దీనిలో యాంటీఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఉంటాయి. కాబట్టి చిన్నపిల్లలు అనేక ఇన్ ఫెక్షన్ల నుంచి రక్షించబడతారు. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు రక్తపోటును తగ్గించడంలో సహకరిస్తాయి. కొబ్బరి నీరు మూత్రకోశ ఇన్‌ఫెక్షన్లు, మూత్ర పిండంలో రాళ్లను తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రి నిద్రపోయే ముందు కొబ్బరి నీళ్లను ముఖంపై రాసుకుంటే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి.

# గోవింద నామస్మరణతో కదిలిన చెన్నకేశవ స్వామి రథం

## జనసంద్రమైన వెల్లాల పుణ్యక్షేత్రం





రాజుపాళెం,మేజర్‌న్యూస్: వెల్లాల బ్రహ్మోత్సవాల్లో రథోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులతో జనసంద్రమైంది. శనివారం బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. ఆలయ అర్చకులు హెూమాలు ప్రత్యేక పూజలు అనంతరం రథంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కొలువుదీరాడు. రథానికి పూర్వం నుంచి వస్తున్న ఆచార ప్రకారం వెల్లాల కుటుంబీకులు తప్పట్లు మేళ తాళాలతో బోనాలు సమర్పించారు. గోవింద నామ స్మరణతో స్వామి వారి రథం భక్తులు లాగారు. ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన రథం పై సతీ సమేతంగా ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామ ఉత్సవ విగ్రహాలు పాదాల కింద శ్రీ సంజీవరాయ స్వామి కొలువై ఉన్నారు. స్వామివారి రథం ముందు బాగాన ఉన్న బ్రహ్మదేవుడే సాక్షాత్తు గుర్రాల కల్యాలను చేత పట్టుకుని నడిపించినట్లుగా భక్తులు తన్మయత్వం పొందారు. రథోత్సవంలో స్వామివారి దర్శించేందుకు అశేషంగా వచ్చిన జన సందోహంతో కిక్కరిసిపోయింది స్వామి వారి రథం వెల్లాల పుణ్యక్షేత్రం మాడ వీధుల్లో మంగళ వాయిద్యాలు కోలాట భజనల మధ్య ముందుకు సాగింది. ఉదయం నుండి శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి మూలవిరాట్లను దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్ లో బారులు తీరి ఉన్నారు ఆలయ ఆవరణంలోని శ్రీ భీమిలింగేశ్వర స్వామి పార్వతి దేవి అమ్మవారు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల్లో పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. జిల్లా నలమూలల నుంచే కాకుండా పొరుగున ఉన్న అనంతపురం,నంద్యాల కర్నూలు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. బ్రహ్మోత్సవాల్లో ఏర్పాటు చేసిన బొమ్మల అంగళ్లు లంకలాటాలు కోలాటం వద్ద రద్దీ కనిపించింది ముందుగా రథోత్సవం వద్ద ఏర్పాటుచేసిన హెూమం ప్రత్యేక పూజల్లో ఆలయ చైర్మన్ బుక్క సముద్రం జగదీశ్వర రెడ్డి ఆయన సతీమణి ప్రవల్లిక, జడ్పీటీసి సభ్యురాలు జీరెడ్డి అంజనికుమారి స్థానిక సర్పంచ్ కవలకుంట్ల జయలక్ష్మి సుదర్శన్ రెడ్డి గోపాయ పల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ఉప ఎంపీపీ వెలవలి నారాయణరెడ్డి,గౌతమ్ రెడ్డి,ఈవో బి.వి నరసయ్య ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ ప్రొద్దుటూరు రూరల్ సీఐ రమణారెడ్డి ఎస్ ఐ తులసి నాగప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవస్థానం ఆవరణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపంలో చల్లపల్లి రామ తులసమ్మ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె మనవడు పగిడాల గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది చల్లపల్లి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది అలాగే శ్రీ సంజీవరాయ స్వామి అన్నదాన సత్రం, కుందూ నది ఒడ్డున ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు రూరల్ సీఐ ఎస్ఐ ఆధ్వర్యంలో రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

### ఉత్కంఠంగా సాగిన బండలాగుడు పోటీలు

**నంద్యాల జిల్లా వృషభ రాజములు ప్రధమ బహుమతి**

వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయస్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా శనివారం జరిగిన రథోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి సీనియర్ వృషభ రాజముల బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 11 జతల వృషభరాజములు పాల్గొన్నాయి ఎంతో ఉత్కంఠంగా పోటాపోటీగా ఈ బండలాగు పోటీలు జరిగాయి. ఈ పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. ఈ పోటీల్లో నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి కేశవరెడ్డి వృషభ రాజములు ప్రథమ స్థానం నుంచి రూ 1,10,000,( లక్ష పదివేలు) గెలుచుకున్నాయి రెండవ స్థానంలో గుంటూరు జిల్లా కుంచన పల్లె చెందిన పి ఆర్ మెమోరియల్ శగ్న రెడ్డి జశ్విత రెడ్డి వృషభరాజములు రెండవ స్థానం నుంచి రూ75,000 వేలు మూడవ స్థానంలో గుంటూరు జిల్లా కుంచన పల్లె చెందిన పి ఆర్ మెమోరియల్ శగ్నారెడ్డి జశ్విత రెడ్డి వృషభరాజములు రూ50,000 వేలు నాలుగవ స్థానంలో వైఎస్ఆర్ కడప జిల్లా చౌటపల్లె గ్రామానికి చెందిన మార్తల చంద్ర ఓబులరెడ్డి వృషభ రాజములురూ30,000 వేలు ఐదవ స్థానంలో అనంతపురం జిల్లా గార్లదిన్నె గ్రామానికి చెందిన కె.రమేష్ వృషభరాజములు రూ 20,000వేలు ఆరవ స్థానంలో నంద్యాల జిల్లా గుంపురు మాని దీన్నే గ్రామానికి చెందిన కుందూరు రాం భూపాల్ రెడ్డి వృషభరాజములు రూ 10000 వేలు గెలుపొందాయి మిగిలిన వృషభ రాజముల జతలకు ప్రోత్సాహక బహుమతిగా ఒక్కో జతకు రూ 5000 వేలు అందించారు ఈ పోటీల్లో గెలుపొందిన వృషభరాజములకు ఆలయ చైర్మన్ బుక్క సముద్రం జగదీశ్వర రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు


## శివకేశవులకు ప్రీతిపాత్రుడు హనుమంతుడు



వీరబల్లి,మేజర్‌న్యూస్: శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రుడు హనుమంతుడు. పురాణాలలో ఆంజనేయుని చరిత్రను పరిశీలిస్తే ఈ విషయం అవగతమవుతోంది. అతులిత బల సంపన్నుడు, బుద్ధిశాలి నిరంతర రామ భక్తుడు, కొలిచిన వారికి అభయ ప్రధాత, బ్రహ్మచారి ఇలా కొనియాడబడే ఆంజనేయుడు నేటికీ చిరంజీవిగా ఉన్నారు. పిల్లల నుండి పెద్దల వరకు ఆంజనేయుణ్ని కొలవని వారు లేరంటే అతిశయోక్తి ఎంత మాత్రం కాదు. మన దేశంలో, ప్రపంచంలో అత్యధిక ఆలయాలు ఆంజనేయస్వామివే కావడం విశేషం. శైవ, వైష్ణవులు ఇరువురు అత్యంత భక్తితో ఆంజనేయున్ని కొలుస్తారు. శివుడు, విష్ణువులు ఇరువురికి ఆంజనే యుడు ప్రీతికరుడు. ఆయనను అర్చిస్తే శివకేశవులను ఇరువురిని పూజించినట్లే. ఆంజనేయుని స్మరణతో సర్వకార్యాలు సిద్ధిస్తాయి. అనారోగ్య సమస్యలు తొలగి పోతాయి. పీడపిశాచ బాధలు, గ్రహబాధలు ఉండవు. ముఖ్యంగా ఆంజనేయున్ని పూజించే వారికి 'శనిగ్రహ పీడలు, బాధలు ఉ ండవు. స్వయంగా శనిదేవుడు ఆంజనేయునికి ఈ వరం ఇచ్చారు.ఆంజనేయుడు శివపుత్రుడే: శివ, పార్వతుల పుత్రుడే ఆంజనేయుడు. ఈయన ఈశ్వర వంశ సంభూతడని సూత మహర్షి ఒకనాడు తనను అడిగిన శౌనకాది మునులకు ఆంజనేయుని జన్మవృత్తాంతం తెలిపారు. పూర్వం కేసరి అనే మహాశివభక్తుడు పరమ శివుని గూర్చి ఘోర తపస్సు చేశారు. పంచాక్షరీ మంత్రబలంతో చేసిన తపస్సుకు మహాదేవుడు సంతసించి ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు. అప్పుడు శివభక్తుడైన కేసరి తనకు అఖండ శక్తి సంపన్నుడు, మహాజ్ఞాని, పరాక్రమవంతుడు, బుద్ధిశాలి అయిన కుమారున్ని ప్రసాదించమని వేడుకున్నాడు. అపుడు పరమేశ్వరుడు శివభక్తుడైన కేసరితో నాయనా నీకు పుత్రప్రాప్తి లేదు. అయితే నీకు జన్మించిన కుమార్తె గర్భాన నీవు కోరిన లక్షణాలు కలిగిన దౌహిత్రుడు (మనవడు) జన్మిస్తాడని ఆశీర్వదించారు. అనంతరం శివభక్తుడైన కేసరి మహా తేజస్సు కలిగిన కుమార్తె జన్మించింది. ఆమెకు 'అంజన' అని నామకరణం చేశారు. అంజన పెరిగి పెద్దదైన పిమ్మట ఆమెను చూసి కేసరి అనే వానరవీరుడు వివాహమాడతాడు. అంజనాదేవి, కేసరిలకు చాలా కాలమైనా సంతానం కలుగలేదు. ఆ సమయంలో మాతంగ మహాముని వచ్చి అంజనాదేవితో పరమశివుని గూర్చి తపస్సు చేయమంటాడు. ఆ మహాముని ఆదేశం మేరకు అంజనాదేవి శ్రీ వేంకటాచంలోని ఆకాశగంగ ప్రాంతంలో ఘోరమైన తపస్సు చేయనారంభించింది. ప్రతి రోజు వాయుదేవుడు తపస్సు చేసుకుంటున్న అంజనాదేవికి ఒకఫలం ఇచ్చేవాడు. ఇదిలా ఉంటే ఒకమారు శివపార్వతులు వన విహారార్ధమై శ్రీ వేంకటాచలం ప్రాంతానికి వస్తారు. అక్కడఒక మర్కట జంట(కోతులు) దాంపత్య క్రీడలో ఉండటం గమనించిన ఆది దంపతులు తాము కూడా అలా క్రీడించాలని భావిస్తారు. ఆదిదంపతులు అలా కోతుల రూపంలో మైథున క్రీడ సాగించిన సమయంలో పరమశివుని వీర్యం ఒక ఆకు దొన్నెలో పడుతుంది. తరువాత వాయుదేవుడు ఆకు దొన్నెపై ఉన్న వీర్యఫలాన్ని తపస్సు చేస్తున్న అంజనాదేవికి ఇస్తాడు. రోజూ మాదిరిగానే వాయుదేవుడు తనకు ఏదో ఫలం ఇచ్చారని అంజనాదేవి ఆ ఫలం స్వీకరిస్తుంది. కొన్నాళ్లకు ఆమె గర్భవతి అవుతుంది. దీంతో ఆందోళన చెందుతున్న అంజనాదే విని ఉద్దేశించి 'అశీర ఆకాశవాణి ఇలా చెబుతుంది'. ఓ అంజనాదేవి ఈశ్వర కృపవల్ల నీకు ఒక బలవంతుడు, బుద్ధివంతుడు, కారణ జన్ముడైన కుమారుడు జన్మిస్తాడు. ఆ బాలుడు శివకేశవులకు ఇరువురికి అత్యంత ప్రీతిపా త్రుడు. రాబోయే కాలంలో శ్రీ మహావిష్ణువు మానవ అంశతో శ్రీరామచంద్రునిగా జన్మిస్తారు. ఆయనకు నమ్మినబంటుగా ఉంటూ దైవ కార్యంలో కీలక భూమిక పోషిస్తాడు. చిరంజీవిగా ముల్లోకాలకు పూజ్యనీయుడు అవుతారని పేర్కొంది. పిమ్మట ఈ విషయం తెలుసుకున్న అంజనాదేవి, కేసరీ దంపతులు అంజనాదేవి తండ్రి. మహాశివభక్తుడు ఎంతో సంతోషిస్తారు. వాయుదేవుడు ఆంజనేయున్ని నిరంతరం కంటికి రెప్పలా కాపాడుతూ ఉంటారు. వాయు దేవు నివల్ల జన్మించిన కారణంగా అంజనేయుణ్ణి వాయు పుత్రుడని, శ్రీరామచంద్రుడు హనుమంతుడని, అంజనాదేవి పుత్రుడు కనుక ఆంజనేయుడని కేసరి తనయుడు కావడం వల్ల కేసరి అని పిలుస్తారు. బాల ఆంజనేయుడు తన గురువుగా సూర్యున్ని ఆరాదించి సకల శాస్త్ర పారంగతుడు అయ్యారు. చిన్నప్పుడు ఆకలిగా ఉన్న సమయంలో తన తల్లిని ఏదైనా తినడానికి ఇవ్వమనగా అంజనాదేవి నీకు కనిపించిన పండును తినమని చెబుతుంది. ఆ సమయంలో తూర్పున ఉదయిస్తున్న సూర్యభగవానుడు బాల ఆంజనేయునికి ఒక పండులా కనిపించారు. దీంతో అమాంతంగా ఆకాశానికి ఎగిరి సూర్యున్ని మింగడానికి ప్రయత్నించగా ఇంద్రుడు తన వజ్రాయుధం ప్రయోగిస్తాడు. దీంతో బాల ఆంజనేయుడు మూర్చ పోతాడు. వెంటనే వాయు దేవుడు బాల ఆంజనేయున్ని తీసుకొని ఒక గుహలోనికి వెళ్లిపోతాడు. దీంతో ముల్లోకాలు గాలిలేక అల్లాడిపోతాయి. అప్పుడు త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణ, పరమేశ్వరులు స్వయంగా వచ్చి అంజనేయున్ని దీవించి అనేక వరాలు ఇస్తారు. మహావిష్ణువు గదను ఆయుధంగా ఇస్తాడు. బ్రహ్మదేవుడు చిరంజీవిగా వర్ధిల్లమని ఆశీర్వదించాడు. ఈ విధంగా ఆంజనేయుడు నేటికి చిరంజీవిగా జీవించాలని వరం ఇచ్చాడు.